క్లుప్తంగా

పాఠశాల భవనం నిర్మించాలి



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్‌లో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఎస్సీ గురుకుల పాఠశాల భవనం నిర్మించాలని ఎంపీ బీబీపాటిల్‌కు యూత్ ఫోరం సభ్యులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఎస్సీ గురుకులానికి సొంత భవనాన్ని నిర్మించి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేయాలని కోరారు. మారుతి బిరధర్, అర్మాన్, అయిల్వార్ పిర్దోస్ ఉన్నారు.

ముదిరాజ్‌ల ర్యాలీని విజయవంతం చేయాలి



ఎల్లారెడ్డిరూరల్ : కామారెడ్డిలో ఈనెల 25న నిర్వహించే ముదిరాజ్‌ల ర్యాలీని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఆదివారం ఎల్లారెడ్డిలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్‌ల సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ నర్సింలు, బైండ్ల పోచయ్య, ప్యాలాల రాములు, సాయిరాం, బాలయ్య, ఎల్లయ్య తదితరులున్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత



నాగిరెడ్డిపేట : మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన రాజూరి వెంకటేశం, సంగమణి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజూరి భిక్షపతి ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయానికి బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. సర్పంచ్ సౌందర్య గ్రామపెద్దలతో కలిసి భిక్షపతి దంపతులను సత్కరించారు. ఉపసర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సరేందర్, సిద్ధయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్ కల్యాణ మండపానికి భూమి పూజ



రాజంపేట : మండలంలోని శివాయపల్లిలో ముదిరాజ్ సంఘ కల్యాణ మండపానికి ఆదివారం బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి వెంకటరమణారెడ్డి భూమి పూజ చేశారు. ముదిరాజ్ సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

స్పీకర్‌కు మద్దతు



బాన్సువాడ రూరల్: తమ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉంటామని మండలంలోని బోర్లం గ్రామస్తులు అన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన మున్నూరుకాపు కులస్తులు, ఇతర కుల సంఘాలపెద్దలు స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కులసంఘాల భవనాలు, సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో గ్రామస్తులకు లబ్ధి చేకూరిందన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ చైర్మన్ కమటాల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింలు, ఎంపీటీసీ శ్రావణి దేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాందాపూర్‌లో వైద్య శిబిరం



బీబీపేట:మండలంలోని మాందాపూర్‌లో అరుణోదయ ఆస్పత్రి సౌజన్యంతో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం రైతు వేదిక వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు పలు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఆపరేషన్ల కోసం రిఫర్ చేశారు. ఉచితంగానే ఆపరేషన్లు చేస్తామని వారు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్‌గౌడ్, సర్పంచ్ రేవతి, నాగేశ్వర్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అందజేత

నిజాంసాగర్ : మూడు రోజుల కిందట పొగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆదివారం జుక్కల్ ఎస్సై సత్యనారాయణ బాధితుడు నవీన్‌కు అప్పగించారు. జుక్కల్ మండలానికి చెందిన నవీన్‌గౌడ్ తన ఫోన్ పోగొట్టుకున్నాడు. జుక్కల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేశారు.

ఘనంగా సమైక్యత దినోత్సవం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రాజ్యం భారత్‌లో కలిసిన ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవంగా, బీజేపీ నాయకులు విమోచన దినోత్సవంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయ వద్ద అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు జెండా ఆవిష్కరించారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఎల్లారెడ్డిలో క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సురేందర్



క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పాటిల్



ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో..



పెద్దకొడప్‌గల్‌లో హిందూ ధర్మ సంఘ సభ్యులు



జుక్కల్‌లో.. ఎంపీపీ యశోద



పిట్లంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద..



బిచ్కుందలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



కామారెడ్డి రూరల్: టేక్రియాల్‌లో బీజేపీ నాయకులు



దోమకొండలో.. ఎంపీపీ శారద



బాన్సువాడరూరల్: ఇబ్రాహీంపేట్‌లో ..



బాన్సువాడ మార్కెట్ కమిటీలో..



రాజంపేటలో ఎంపీడీవో కార్యాలయం వద్ద..



కామారెడ్డి గ్రంథాలయంలో..



తాడ్వాయిలో తహసీల్దార్ సునీత



నాగిరెడ్డిపేటలో తహసీల్దార్ మహేందర్ కుమార్



గాంధారిలో.. ఎంపీపీ రాధాబలరామ్ నాయక్

తుక్కుగూడకు తరలిన కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలాల వారీగా నాయకులు బస్సులు, కార్లలో సభకు వెళ్లారు. – సాక్షి, నెట్‌వర్క్



భిక్కనూరు నుంచి తరలి వెళ్తున్న కార్యకర్తలు | లింగంపేట మండలం నుంచి.. | రామారెడ్డి నుంచి..

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ





ఎల్లారెడ్డిలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న క్రాంతికుమార్, పెద్దకొడప్‌గల్‌లో.. గోవింద్‌చారి

పెద్దకొడప్‌గల్: మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని శ్రీదత్త గోల్డ్, సిల్వర్ మర్చంట్ యజమాని గోవింద్ చారి పేర్కొన్నారు. ఆదివారం మండలం కేంద్రంలో ఆయన ఉచిత మట్టి వినాయకుడి ప్రతిమలను అందజేశారు.

బగలాముఖీ పీఠం ఆధ్వర్యంలో

ఎల్లారెడ్డిరూరల్ : ఎల్లారెడ్డి పట్టణంలో బగలాముఖీ పీఠం ఆధ్వర్యంలో జ్యోతిష్య పండితులు క్రాంతికుమార్ ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఠం సభ్యులు సతీష్, ఓరవిఠల్, శ్రీనివాస్, సుభాష్ అప్ప, మూర్తి, రేవంత్ తదితరులున్నారు.

నిజాంసాగర్ : మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన కుర్మ సుశాంత్ మట్టితో గణపతిని తయారు చేశాడు. మూడేళ్ల నుంచి సుశాంత్ మట్టితో గణపతిని తయారు చేసి ప్రతిష్ఠిస్తున్నాడు.

వెండి పంచపాత్రల అందజేత



మాచారెడ్డి : హైదరాబాద్‌కు చెందిన కొంపల్లి దివాకర్ భాగ్యశ్రీ దంపతులు చుక్కాపూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి రూ.1.50 లక్షల విలువైన వెండి పంచపాత్రలను ఆదివారం బహూకరించారు. ఆరాధన కోసం ఈ పంచపాత్రలను బహూకరించినట్లు తెలిపారు. సంతోష్, నరసింహాచార్యులు, శ్రీనివాసచార్యులు, పరందామాచార్యులు, సంజీవచార్యులు, ఉన్నారు.

తెలంగాణ విద్రోహ దినమే



లింగంపేట : సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమే అని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన లింగంపేట మండలం మోతెలో మాట్లాడారు. నిజాం మూడు రోజుల్లో లొంగిపోయి ఒప్పందం చేసుకుని, నజరానాలు, రాజ్ ప్రముఖ బిరుదు అందుకున్నాడన్నారు. పరాజయంలో ఉన్న నిజాంను రక్షించారన్నారు. బాలరాజు, పరమేశ్, సురేష్, అనిల్, సాయిలు, రవి, పెంటయ్య, గంగమల్లు, కిషన్, నాగమల్లు, పెంటయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం



మాచారెడ్డి : మాచారెడ్డి నుంచి జేబీఎస్ వరకు ప్రారంభమైన బస్సు సర్వీస్‌ను ఆదివారం మాచారెడ్డిలో ప్రారంభించారు. ఈ బస్సు గజ్యా నాయక్ తండా, పాల్వంచ మర్రి, ఫరీదుపేట, పెద్ద మల్లారెడ్డి, రామాయపేట మీదుగా జూబ్లీ బస్టాండ్‌కు వెళ్తుందని వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి తెలిపారు. ఎంపీడీవో బాలకృష్ణ, సర్పంచ్ అంజినాయక్, ఉప సర్పంచ్ కిషన్, శ్రీధర్‌రావు ఉన్నారు.

21వ రోజుకు చేరిన సర్వశిక్ష ఉద్యోగుల సమ్మె



జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కామారెడ్డి టౌన్ : తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె ఆదివారంతో 21వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె శిబిరంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమ్మెకు శాఖాహారుల నాయకులు మద్దతు తెలిపారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వాసంతి, సంపత్, వీణ, సంతోష్‌రెడ్డి, రాములు, శైలజ, కాళిదాస్, కృష్ణంరాజ్, చిరంజీవి, లావణ్య, శిల్ప ఉద్యోగులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి

జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూజలు చేశారు. పలు గ్రామాల్లో అన్నదానం చేశారు. - సాక్షి, నెట్‌వర్క్



సదాశివనగర్: విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు



తాడ్వాయి: ర్యాలీ తీస్తున్న విశ్వబ్రాహ్మణులు



భిక్కనూరు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..



నస్రుల్లాబాద్: మైలారంలో..



కామారెడ్డి రూరల్: లింగాపూర్‌లో..



మద్నూర్: శోభాయాత్ర నిర్వహిస్తున్న విశ్వకర్మలు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



రామారెడ్డిలో కుటుంబ సమేతంగా సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు | బీబీపేటలో సమ్మెకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు వెంకటరమణారెడ్డి

సాక్షి, నెట్‌వర్క్ : తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన ఆదివారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ.. తమకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి వెంకటరమణారెడ్డి మద్దతు తెలిపారు. వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



తాడ్వాయిలో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు | గాంధారిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

తాడ్వాయి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను తాడ్వాయిలో ఆదివారం బీజేపీ నాయకులు నిర్వహించారు. పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షురాలు అరుణతార, మర్రి బాపురెడ్డి, రవీందర్‌రావు, వెంకట్‌రావు, హోటల్ శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, యాదగిరి, స్వామి ఉన్నారు.

గాంధారి: ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా గాంధారిలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సాయిబాబా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్



కామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లారెడ్డిలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేశారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు శ్రీకాంత్, సాయిలు, శ్రీనివాస్, నీలకంఠం పాల్గొన్నారు.

బాన్సువాడ : బాన్సువాడలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రైతు సమితి అధ్య క్షుడు అంజిరెడ్డి, వెంకట్ రాంరెడ్డి, కృష్ణరెడ్డి, మోహన్‌నాయక్, ఎజాస్, జుబేర్, కమిషనర్ రమేష్ ఉన్నారు.

కామారెడ్డి టౌన్ : బల్దియా ఆధ్వర్యంలో ఆదివారం ఇండియన్ స్వచ్ఛత లీగ్ సీజన్-2 మాస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆటోలు, ట్రాక్టర్‌లతో, మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కిష్టమ్మ గుడి వద్ద మాస్ క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఉన్నారు.



బాన్సువాడలో చెత్త సేకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ | ఎల్లారెడ్డిలో..